శ్రీరామచంద్ర మిషన్

# భారత సమాచార లేఖ

జనవరి 2008 For Private Circulation Only సంపుటి 1 సంచిక 1


ప్రియ సోదర సోదరీమణులారా,

ప్రణామములు. శ్రీరామచంద్ర మిషన్ యొక్క భారత సమాచార లేఖ మొట్టమొదటి సంచికకు మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మాస్టరుగారి ఇటీవలి పర్యటనల గురించి, తెలియచేయవలసిన సమాచారము గురించి, దేశము నలుమూలల జరిగిన సంఘటనల గురించి ఈ సమాచార లేఖలో పొందుపరచడం జరుగుతుంది.

ఈ సమాచార లేఖను రెండు నెలలకొకసారి ఆంగ్లంలోనే కాక హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలి, గుజరాతి, మరాఠి భాషలలో కూడా ప్రచురించబడుతుంది. అభ్యాసీలు తమకు కావలసిన భాషలో ఈ సమాచారలేఖ పొందడానికి చేవ్రాలు (subscribe) చెయ్యవచ్చును. అలా చేవ్రాలు చేసిన అభ్యాసీలకు ఈ లేఖ వారి వారి e-mail కు పంపబడుతుంది. ఈ సమాచార లేఖలన్నీ SRCM వెబ్‌సైట్ (http:// www.srcm.org/ centres/as/in/newsletter/index.jsp) లో భద్రపరచబడి అందరికి అందుబాటులో ఉంటాయి.

భారతదేశము నలుమూలలనుండి సమాచారాన్ని "in.newsletter@srcm.org" మీమీ జోన్-ఇన్-ఛార్జి గారి అంగీకారముతో 2008 ఫిబ్రవరి 20 తేదీలోపున పంపిస్తే మార్చి సంచికలో ప్రచురించడానికి వీలవుతుంది.

మాస్టరుగారి దీవెనలతో, మీ అందరికీ సంతోషదాయకము,శ్రేయోదాయకమైన నూతన సంవత్సర శుభాకాంక్షలు.

– సంపాదకవర్గము

## పూజ్య గురుదేవుల ఐరోపా పర్యటన - 2007 డిసెంబర్ 5 నుండి 29 వరకు



ముప్పైమంది అభ్యాసీలతో పాటు, మాస్టరుగారు బ్రస్సెల్స్, బెల్జియం వెళ్ళడానికి 2007, డిసెంబర్ 5న చెన్నై నుండి బయలుదేరారు. అక్కడికి చేరిన తరువాత ఉదయం 9-30 నుండి మధ్యాహ్నం 12-00 గంటల వరకు హోటల్ రిసెప్షన్‌లోనే వేచి ఉండి ఓర్పు, సహనం ఎలా వహించాలో చూపించారు.

ఆరవ తేదీ ఉదయం వారు ప్యారిస్ వెళ్ళారు. అక్కడ దాదాపు వెయ్యిమంది అభ్యాసీలు వారిని ఆహ్వానించడానికి వచ్చి ఉన్నారు. బాబూజీగారు ప్యారిస్ వచ్చినప్పటిలాగే, మాస్టరుగారు ఈఫిల్ టవర్‌కు దగ్గరలో గల స్థానిక అభ్యాసీ ఇంట్లో బసచేశారు. అక్కడ నుండి డిసెంబరు 15వ తేదీన మాస్టరుగారు తిన్నగా వ్రాడ్స్‌కు వెళ్ళారు. 16 దేశాలనుండి వచ్చిన 900 మంది అభ్యాసీలతో బాటుగా వారు అక్కడ పదకొండు రోజులు ఉన్నారు. క్రిస్మస్ రోజులలో వ్రాడ్స్‌కు మాస్టరుగారి రాక అక్కడ అన్ని రోజులూ పండగ వాతావరణం సంతరించుకొంది. నేలంతా మంచుతో ధవళకాంతులీనింది. దగ్గరలోని సినిమాహాలులో "The Golden Compass" అనే సినిమాను చూడడానికి గురుదేవులతో బాటుగా చాలామంది అభ్యాసీలు వెళ్ళారు. పూజ్య బాబూజీగారి జన్మదినోత్సవం జరపడానికి తాను అమెరికాలోని "క్లేవ్ ల్యాండు"కు వెళ్తానని మాస్టరు ప్రకటించారు.


వ్రాడ్స్‌లో అభ్యాసీల వద్ద ప్రేమపూర్వకంగా సెలవు తీసుకొని 26న మాస్టరుగారు ఉత్తర జర్మనీలోని చిన్న పట్టణమైన బ్రెమెన్‌కు వెళ్ళారు. బ్రెమెన్ అభ్యాసీలు, ఇంకా స్థానిక ఇతర సెంటర్ల నుండి వచ్చిన అభ్యాసీలతో ఎన్నో విషయాలమీద ఇష్టాగోష్టిగా మాట్లాడటం అందరికీ ఆనందమైంది. హృదయం గురించి మాట్లాడుతూ మాస్టరుగారిలా అన్నారు. "జర్మన్లు సత్యకాముకులు". నీవెక్కడికి వెళ్ళినా అక్కడ ఏదో ఒకటి ఉంచమని నాకు బోధించారు. నేను సత్యాన్ని మాట్లాడినప్పుడు అది మీదో ఉండిపోతుంది. ఏదో ఒకరోజు మీరు దానిని గురించి ఆలోచిస్తారు. కనుక మనలో మనం ఎల్లప్పుడూ హృదయపూర్వకంగా మాట్లాడాలి. మనలో మనమే కాదు మనం కలిసిన ప్రతివారితోనూ అలాగే మాట్లాడాలి.



డిసెంబర్ 27 ఉదయం మాస్టరుగారు బ్రస్సెల్స్‌కు వెళ్ళి 29 రాత్రికి చెన్నై తిరిగి వచ్చారు. మాస్టరుగారితో బాటుగా ప్రయాణం చేసిన అందరి అభ్యాసులకు అది ఒక సజీవమైన అనుభూతి. అది వారి హృదయం నుండి వచ్చిన సంపూర్ణమైన భావవ్యక్తీకరణ. తన గురించి ఏమాత్రం పట్టించుకోకుండగ, అభ్యాసీలపై కురిపిస్తున్న సంపూర్ణమైన ప్రేమ. వారు మన హృదయాల నుపయోగించి ఆలోచించడానికి, ఇతరులతో హృదయపూర్వకంగా మాట్లాడడానికి సాహసం చేయమని, సరియైన వాటి తరఫున నిలబడడానికి సాహసించమని చెప్పడం వారి సారాంశము.

సో॥ M.M. ధనుమూర్తి, తరుపూరు

## మనపాకంలో నూతన సంవత్సరం



2007 డిసెంబర్ 30వ తేదీన (ఆదివారం) మాస్టరుగారు బ్రస్సెల్స్ నుండి చెన్నై అంతర్జాతీయ టెర్మినల్ వద్ద తెల్లవారు ర ాముఁన 2-15 నిముషములకు చేరుకున్నారు. అక్కడ సుమారు 400 మంది అభ్యాసీలు వారి కొరకు వేచి ఉన్నారు. మాస్టరుగారు తేటగా కనిపించారు. అక్కడ ఉన్న అభ్యాసీలనందర్నీ సమాధానపరుస్తూ కొంత సమయం గడిపారు. అక్కడినుండి వారు కారులో బాబూజీ మెమోరియల్ ఆశ్రమంకు వెళ్ళారు. అక్కడ పెద్ద సంఖ్యలో నూతన సంవత్సర శుభవేళ మాస్టరుగారి దర్శనం కొరకు వేచి ఉన్న అభ్యాసీలతో కొంతసేపు గడిపి, వాళ్ళ ప్రేమపూర్వక స్వాగతానికి సంతోషించారు.

రాత్రి ప్రొద్దుపోయేవరకూ ఎంతో దూరం విమానంలో ప్రయాణించికూడా, మాస్టరుగారు ఉదయాన్నే తయారై ఆదివారం సత్సంగం నిర్వహించారు. దానికి మూడువేలకు పైబడి అభ్యాసీలు ధ్యానమందిరంలో హాజరయ్యారు. మిగిలిన ఆరోజు మొత్తమూ, మరునాడు 31వ తేదీ ఉదయాన మాస్టరుగారు ప్రశిక్షకులను తయారుచేయడంలోను, వివిధ పరిపాలనా కార్యక్రమాలలోనూ నిమగ్నులై ఉన్నారు. 31 సాయంత్రం గోల్ఫ్‌కార్టులో మాస్టరుగారు ఆశ్రమం అంతటా తిరిగారు.

జనవరి ఒకటవ తేదీ ఉదయం మాస్టరుగారు హాజరుగా ఉన్న సుమారు ఐదువేల మంది అభ్యాసీలతో సత్సంగం నిర్వహించారు. సాయంత్రం వారి కాటేజి వెలుపల ఉన్న బాబూజీ మహరాజ్‌గారి విగ్రహం వద్ద చాలాసేపు నిశ్శబ్దంగా గడిపారు. మొత్తానికి క్రొత్త సంవత్సర ఆవిర్భావ ప్రత్యేక సమయానికి మాస్టరుగారితో గడపడానికి వచ్చిన అభ్యాసీలందరూ వారి ప్రేమానుభూతిలో మునిగిపోయారు. ఆధ్యాత్మిక వాతావరణం మనపాకం ఆశ్రమం మీదకు దిగివచ్చి కప్పివేసినట్లనిపించింది.

**మాస్టరుగారు క్రొత్త సంవత్సర సందర్భంగా ఇచ్చిన సందేశం**

" మీరంతా ఆధ్యాత్మికంగా ఎన్నోరెట్లు పురోగమించుగాక !"

## పూజ్య బాబూజీ మహారాజ్ గారి 109 జన్మదినోత్సవాలు (2008)

పూజ్య బాబూజీ మహారాజ్‌గారి 109వ పవిత్ర జన్మదిన వేడుకల సందర్భంగా అంతర్జాతీయ సెమినార్‌ను అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని ఓహియోనందు గల క్లెవ్‌ల్యాండ్ నందు నిర్వహించడానికి పూజ్య గురుదేవులు నిర్ణయించారు. ఈ ఉత్సవాలు క్లెవ్ ల్యాండ్ ఫెయిర్ గ్రౌండ్స్‌లో జరపబడతాయి. అది వంద ఎకరాల విస్తీర్ణం కలిగి పదివేల మందికి పైగా ఒకేసారి పట్టే చక్కని స్థలము.

2008 ఏప్రియల్ 28 నుండి మే 1 వరకు నిర్వహింపబడే ఈ అంతర్జాతీయ సెమినార్‌లో పాలుపంచుకోవడానికి పూజ్య గురుదేవులు ఆహ్వానాన్ని అందరికి పంపుతారు. 2008 జనవరి మొదటివారంలో ఈ సెమినార్‌ను గురించిన వివరాలనన్నింటిని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సెంటర్లకు ఇ-మెయిల్ ద్వారా పంపించబడుతుంది.

## బాబూజీ మెమోరియల్ ఆశ్రమంలో యువత ప్రోగ్రాం - 9వ బ్యాచ్

2008 ఏప్రియల్ 1 నుండి జూన్ 30 వరకూ మనప్పాకంలోని బాబూజీ మెమోరియల్ ఆశ్రమంలో యువత ప్రోగ్రాం, 9వ బ్యాచ్ నిర్వహింపబడుతుందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. సహజమార్గ యువతకు, ఆశ్రమ నిర్వహణలో వివిధ విషయాలలో శిక్షణ ఇవ్వడమే దీని ఉద్దేశ్యము.

### ఈ ప్రోగ్రాంలోని మౌలికాంశాలు

- ఆశ్రమ నిర్వహణలోని అన్ని పార్శ్వములలోనూ, సహజమార్గంలోనూ గట్టి శిక్షణ.
- ఈ ప్రోగ్రాం కాలంలో అభ్యాసీలు ఆశ్రమంలోనే నివసించి ఉండాలి. దీనికి అభ్యాసీలు ఏమీ చెల్లించనక్కరలేదు. భోజనం, ఉండడానికి డార్మిటరీ సౌకర్యము ఇవ్వబడుతుంది.

### ఈ ప్రోగ్రాం కొరకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ క్రింది వారు అర్హులు

- 20-40 సంవత్సరాల వయసు కల భారతీయ దేశీయ అభ్యాసీలు.
- దరఖాస్తు చేసుకొనే నాటికి సహజమార్గ పద్ధతిలో కనీసం రెండు సంవత్సరాల నుండి సాధన చేస్తుండవలెను.
- కనీసం ఒకటి రెండు భాండారాలకు / ఉత్సవాలకు తప్పక హాజరై ఉండాలి.
- జోన్ ఇన్-ఛార్జి / సెంటర్ ఇన్-ఛార్జి / ఇన్-ఛార్జి ప్రశిక్షకులు వద్ద నుండి నడవడి విషయంలో ఒక ధృవపత్రము జతచేయాలి.
- ఆశ్రమంలో ఉచితంగా అందించబడుతున్న బస, భోజన సదుపాయాలకు మించి ఆర్థికంగా కాని, మరే విధమైన ఇతర ఆధారాలనాశించకూడదు. సరిపడు బట్టలు, వారి వ్యక్తిగత ఖర్చుల నిమిత్తం కొంత పైకము దగ్గర ఉంచుకోవాలి.
- చక్కని క్రమశిక్షణ కలిగియుండి, మొత్తం ప్రోగ్రాం అన్ని రోజులూ ప్రోగ్రాములో పాల్గొనగలిగి ఉండాలి. ఈ ప్రోగ్రాంను విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులను, మనప్పాకం ఆశ్రమంలోను, భారతదేశంలోని ఇతర ఆశ్రమాలలోనూ ఆశ్రమ స్టాఫ్‌గా తీసుకోవడానికి అర్హులు.

బోధనాంశాలన్నీ ఆంగ్లంలో ఉంటాయి. ఈ ప్రోగ్రాంకు హాజరు అవ్వడానికి ఇష్టమున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను ZIC/CIC/ఇన్-ఛార్జి ప్రిసెప్టరు ద్వారా పంపాలి. అందులో అర్హులైన వారిని సరిగా ఎన్నుకొన్న తరువాత e-mail/పోస్టు/ఫోను ద్వారా తెలియజేయబడతారు. ఈ క్రింద చెప్పిన ఇంటర్‌నెట్ లింకులో దరఖాస్తు ఫారం లభ్యమౌతుంది.

http://www.srcm.org/members/ssandesh/2007/2007_12_Youth_Program_ApplicationForm.pdf

పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలు ఈ క్రింది అడ్రసుకు పంపాలి.

S. Prakash - Ashram Maintenance Manager, Babuji Memorial Ashram,
Shri Ram Chandra Mission Road, Manapakkam, CHENNAI - 600 116.
Ph: + 91 44 4217 1111 / +91 98400 96454
prakash@seechangeworld.com

## వారు, హుక్కా, నేను - చందా

ఈ ప్రత్యేకమైన సంచిక గురించి ఇంకా అభ్యర్థనలు వస్తూనే ఉన్నాయి. కాబట్టి చందాలు కట్టడానికి ఇంకా సమయాన్ని పొడిగించడానికి పూజ్య గురువర్యులు అంగీకరించారు. చందా చెల్లించ గోరు అభ్యాసీలు ఈ క్రింది అడ్రసుకు, తమ క్రెడిట్ కార్డునుపయోగించి, చెల్లించవచ్చును.

http://www.srcm.org/onlinebookstore/selectCountryForSubscriptions.jsp

తమిళము, హిందీ, తెలుగు మాట్లాడు అభ్యాసీల ప్రయోజనం కొరకు, ఈ ప్రత్యేక సంచికను తమిళము, హిందీ, తెలుగు భాషలలో పుస్తక రూపంలో విడుదల చేయడానికి నిశ్చయించడం జరిగింది. ది.29-2-2008 లోపున సదరు పుస్తకం కాపీ కొరకు బుక్ చేసుకొంటే కట్టవలసిన పైకము రూ.200/- మాత్రమే. 1-3-2008 నుండి, ఆ తర్వాత చెల్లించేవారు రూ.300/- చెల్లించవలసి ఉంటుంది. అభ్యాసీలు తమ కాపీ కొరకు ముందుగానే బుక్ చేసుకొని, సంచిక విడుదల కొరకు సరియైన సన్నాహం చేయడానికి సహకరించవలసినది.

తమతమ సెంటర్లలో సంచిక విషయాలను చూచేవారితోనూ, సెంటరు ఇన్‌ఛార్జిగారితోనూ అభ్యాసీలు సంప్రదించవచ్చును.

## సేవ

సేవ చేయడం ప్రేమించడం కన్నా సులభం, ప్రేమించడం చాలా కష్టం. సేవ చేయడం చాలా సులువు. హృదయపూర్వకంగా ఎవరికైనా సేవచేస్తే, వారి ప్రేమకు మీరు వెంటనే పాత్రులౌతారు. వారు మీకు ఋణపడి ఉంటారు. అప్పుడు మీకు ఏదైతే ఇవ్వాలో అది ఇవ్వాల్సిందే.

"హార్ట్ టు హార్ట్ Vol.2"
"ప్రశ్నలు - జవాబులు" పేజీ 162- చారీజీ

శ్రీరామచంద్ర మిషన్
SRCM
# భారత సమాచార లేఖ
జోనల్ రౌండప్
జనవరి 2008
For Private Circulation Only
సంపుటి 1 సంచిక 1

## VBSE ప్రోగ్రాం






తమిళనాడులోని అమరావతినగర్ సైనిక్ స్కూలులో, వారి ప్రిన్సిపాలు, మరియు ఒక పాత విద్యార్థి అభ్యర్థన మేరకు 2007 డిసెంబరు 15, 16 తేదీలలో "విలువ ఆధారిత ఆధ్యాత్మిక విద్య" (Value Based Spiritual Education) కార్యక్రమం నిర్వర్తించడమైంది.

ఆ స్కూలు ఆవరణలో పనిచేస్తున్న నర్సరీ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల అధ్యాపకులందరూ (మొత్తం 50 మంది) హాజరయ్యారు. ప్రిన్సిపాల్, కల్నల్ జె. హెచ్. శామ్యూల్‌గారు ప్రారంభోపన్యాసం చేస్తూ ఈనాడు ప్రతి స్కూలులోనూ దీని అవసరం ఎంతైనా ఉంది అన్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల సిలబస్‌తో బాటుగా, మానసికంగా సరైన వైపుకు మరల్చడం, ఇతరులకు మార్గదర్శకంగా ఉండే గుణాలు, ఒత్తిడిని తట్టుకోవడం, యువతను తీర్చిదిద్దడం వంటి అంశాలపై ఎక్కువ శ్రద్ధ చూపమని మమ్మల్ని కోరారు.

ఉపాధ్యాయులందరు ఆచరణాత్మక (practical sessions) ప్రయోగాలలో చక్కగ శ్రద్ధతో పాల్గొన్నారు. లెఫ్టినెంట్ కల్నల్ వీర్ సింగ్, స్కూలు హెడ్‌మాస్టరుగారు ముగింపు ఉపన్యాసమిచ్చారు. రిజిస్ట్రార్ స్క్వాడ్రన్ లీడర్ సంజయ్ ఎ.పాటిల్‌గారు రెండురోజులూ హాజరయ్యారు. పాల్గొన్నవారితో మేము "మనస్సును క్రమబద్ధీకరించడం" గురించి, సహజమార్గపద్ధతి గురించి మాట్లాడే అవకాశము దొరికింది. వచ్చే సంవత్సరం మొదట్లో ఓపెన్‌హౌస్ నిర్వహించడానికి ప్రిన్సిపాల్ గారు సుముఖత వ్యక్తం చేసారు.

– సోదరి సీతాకుంచిత పాదం, చెన్నై

## ముజప్ఫర్‌పూర్‌లో శిక్షణా కార్యక్రమం

ముజప్ఫర్‌పూర్ సెంటరులో 2007 డిసెంబరు 8వ తేదీన అభ్యాసీల ప్రాథమిక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. బీహారు, జార్ఖండ్ జోనుల నుండి సుమారు 60 మంది అభ్యాసీలు అందులో పాల్గొన్నారు. ఆ కార్యక్రమం 'సహజమార్గ పరిశోధన మరియు శిక్షణ'(SMRTI) మార్గదర్శకాల ఆధారంగా జరపబడింది. ఆ కార్యక్రమం సోదరులు డా. జి.ఎమ్. భట్నాగర్, మనోజ్ తివారీలు నిర్వర్తించారు.

వివిధ కీలకమైన సాధనాంశాల మీద మాట్లాడడం జరిగింది. వాటి ప్రాముఖ్యం గురించి చక్కగ అవగాహన చేసుకున్నామని అందులో పాల్గొన్న అభ్యాసీలు అన్నారు. ప్రతి విషయమూ ప్రజంటేషను ద్వారానూ, క్విజ్ కార్యక్రమాల ద్వారాను అభ్యాసీలకు సహజమార్గము ఇంకా బాగా అర్థమయ్యేలా నిర్వర్తింపబడింది.

సాయంత్రం పూట ఓపెన్ హౌస్ నిర్వహింపబడింది. దాదాపు 30 మంది అతిథులు హాజరయ్యారు. సహజమార్గంలోని వివిధ అంశాలు వివరించబడ్డాయి. చివరలో ప్రశ్న జవాబుల పర్వం జరిగింది.

డిసెంబరు 9న సో॥ విజయకుమార్‌గారు యువత శిక్షణా కార్యక్రమం నిర్వర్తించారు. యువతకు, యువ హృదయాలకు, దినదినాభివృద్ధి చెందుతున్న సహజమార్గంలో, వాటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని మంచి అభ్యాసీలుగా రూపొందించడం మీద ఉద్దేశింపబడింది.



అందులో మొదటి అంశం "యువత నుండి మాస్టరుగారు ఆశించేదేమిటి?", తరువాత "సాధనలో ఎదురు పడే సమస్యలు, వాటి నివారణోపాయాలు" గురించి జరిగింది. రెండవ అంశం "యువతకు దిశా నిర్దేశాలు, వాటి ఆచరణ" తరువాత "యువత చదవవలసిన గ్రంథాలు". అందులో మొద టిది సో॥ అజయ్ కుమార్, రెండవది సో॥ బ్రజేష్ బర్న్‌వాల్ నిర్వహించారు. 'మన వ్యక్తిగత సాధనలో ఏమి చేయాలి, ఈ కార్యక్రమాల తరువాత మనం సెంటర్లలో ఏమి చేయాలి' అనే విషయాలపై చర్చా కార్యక్రమం జరిగింది. ప్రతి గ్రూపునుండి ఒకరు వచ్చి వారి గ్రూపులో చర్చించిన విషయాలు చెప్పారు. చివరగా ముజప్ఫర్‌పూర్ సెంటరు పిల్లలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

ఇటువంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తే, అభ్యాసీలు తమ సాధనను పటిష్టం చేసుకోగల్గుతారని అభ్యాసీలు భావించారు.

## ఆంధ్రప్రదేశ్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు



సంస్థ అభివృద్ధికి ఇండ్ల దగ్గర కలుసుకోవడం, ఓపెన్‌హౌస్‌లు నిర్వర్తించడం ప్రోత్సహింపబడుతున్నాయి. 2007 ఆగస్టు 23న భోన్‌గిరి సెంటరులో ఓపెన్ హౌస్ నిర్వహింపబడింది. ఈ సంవత్సరము మొదట్లోనే మొదలయ్యింది. ఇప్పుడిప్పుడే వందమంది అభ్యాసీలయ్యారు. సో॥ భిక్షం గారు, ఇంకా హైదరాబాదు నుండి వచ్చిన ప్రశిక్షకులు ఈ కార్యక్రమాన్ని నిర్వర్తించారు. 200కు మించి హాజరు కాగా, అందులో 20 మంది పరిచయాత్మక సిట్టింగులు తీసుకున్నారు. సంవత్సరం ముందు ఇక్కడ ఒక్కరు కూడ అభ్యాసీ లేరు అన్నది నమ్మలేనినిజం.

ఇంకా నాగార్జునసాగర్‌లోనూ, వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క హోమ్ సైన్సు కాలేజి విద్యార్థులకు, స్టాఫ్‌కు బాపట్లలోనూ, ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థులు స్టాఫ్‌కు మైదుకూరులోనూ, అలాగే కడపలోనూ, ప్రోవిడెంట్ ఫండ్ కార్యాలయం, కడప, ప్రొద్దుటూరులలోను హైదరాబాదు HAL కార్యాలయంలోనూ, డిగ్రీ కాలేజి, BHEL, హైదరాబాదులోనూ ఓపెన్‌హౌస్ కార్యక్రమాలు నిర్వహింపబడ్డాయి.

## అర్హత కోసం సేవ




2007 నవంబరు 3, 4వ తేదీలలో మైసూరు సెంటరులో శిక్షణా కార్యక్రమం నిర్వహింపబడింది. ఆధ్యాత్మికతలో పురోభివృద్ధికి 'సేవ' అతి శీఘ్రమైన ఖచ్చితమైన మార్గమని, సేవ ద్వారా వారి దయకు అర్హత సంపాదించుకో గల్గుతామని చెప్పడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశము. అందుకోసం ఈ క్రింది కార్యక్రమాలు నిర్వహించారు.

- సేవ యొక్క ఆవశ్యకతను సేవలో ఇమిడి వున్న వివిధ విషయాలను అర్థం చేసుకోవడం.
- సేవలో (టీము వర్క్) కలిసి పనిచేయడంలోని అంతరార్థాన్ని అర్థం చేసుకోవడం.
- మిషనులో ఉన్న సేవా కార్యక్రమాలను అర్థం చేసుకోవడం, వాటిలో పాల్గొనే అవకాశాలు.

మైసూరు, హున్సూరు, K.R.నగర్, నంజన్‌గూడ, కొల్లేగల్, హనూరు, చమ్రాజ్ నగర్, T. నర్సిపూర్‌ల నుండి దాదాపు 125 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. బెంగుళూరు, మైసూరుల నుండి ఉన్నవారు దీనిని సాధ్యం చేశారు.

మొదటి రోజున సత్సంగంతో కార్యక్రమం మొదలైంది. తరువాత కార్యక్రమం యొక్క వివరాలను అభ్యర్థులకు వివరించారు. దాని తరువాత అందరూ కలిసి పని చేయడంలోని ఆవశ్యకతను ఆలోచించి గ్రూపులుగా చర్చించమని చెప్పడం జరిగింది. పరస్పరం ఆదుకుంటున్న విధంగా హాయిగా జరిగేలా చర్యలు తీసుకోవడమైంది. పనిలో ఇమిడి ఉన్న పద్ధతి, కలిసి పనిచేయడం యొక్క ప్రాముఖ్యత, మధ్యలో ఎదురయ్యే సమస్యలు, వాటిని అధిగమించడం – వీటి గురించి చక్కగ అవగాహన చేసుకొనేందుకు ఇది బాగా దోహదపడింది.

రెండవరోజు – సేవ యొక్క ఆవశ్యకత, స్వచ్ఛంద సేవా భావం, సేవలో నియమాలు, వాలంటీర్లకు సహాయ సహకారాలందించడంలో కార్యనిర్వాహక బృందం / ప్రశిక్షకుల పాత్ర – వీటి గురించి గ్రూపులుగా చర్చలు జరిగాయి. ప్రతి గ్రూపు నుండి ఒకరు వచ్చి చర్చా విషయాలు వివరించారు.

రోజులో చివరగా మాస్టరు, మిషను, మెథడు (పద్ధతి) అనే విషయంపై క్విజ్ కార్యక్రమం, దాని తరువాత మిషను కార్యక్రమాల మీద మాట్లాడడం జరిగింది. ఇందులో శిక్షణా కార్యక్రమాలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, VBSE కార్యక్రమాలు, పూర్తిరోజు (full day) కార్యక్రమాలు గురించి మాట్లాడారు. సాయంత్రం సత్సంగంతో కార్యక్రమం ముగిసింది.

–సో॥డా॥ కృష్ణమూర్తి, బెంగుళూరు

## పిల్లల సెంటరు, బెంగుళూరు



కుటుంబంలో అన్యోన్యత, శాంతి సౌభాగ్యాలకు పిల్లలు అద్భుతమైన సాధనం. మన జీవితంలోని సంతోషానికి కారణమైన తేలికదనం, హాసం మనకు పంచేది పిల్లలే. వారు పుట్టిన కుటుంబాన్నే కాక, మొత్తం మానవాళి మొత్తం యొక్క భవిష్యత్తుకు వారు ప్రతీకలు. అందుచేత భావితరాలను తీర్చిదిద్దడంలోనూ, పిల్లల ఎదుగుదల అభివృద్ధిలోను మనం ఖచ్చితంగా ఒక ముఖ్యమైన పాత్రను పోషిస్తాము.
– శ్రీ పి. రాజగోపాలాచారి

తల్లిదండ్రులు ఆదివారం సత్సంగంలో పాల్గొన్నప్పుడు, వారి పిల్లలను జాగ్రత్తగ చూసుకొంటూ, పిల్లల మధ్య అన్యోన్య వాతావరణాన్ని కలిగించడం బెంగుళూరు పిల్లల సెంటరు ముఖ్యోద్దేశము. దీనిని సాధించడం కోసం వాలంటీర్లను రొటేషను పద్ధతిలో సమన్వయకర్తతో బాటుగా నియమించడం జరుగుతోంది. ఈ రొటేషను మూడు నెలలకొకసారి ప్రచురింపబడుతుంది. సమన్వయకర్త తన అనుభవం, నైపుణ్యంతో కార్యక్రమాలను నిశ్చయిస్తారు. పిల్లలకు మార్గ దర్శకులుగా ఉండేలాగ వాలంటీర్లు ఉండడంలోని ప్రాముఖ్యతను నొక్కిచెప్పడం జరుగుతోంది.

ఇది చాలా బాగా పనిచేసింది. పిల్లలకు వివిధ రకాలైన కార్యక్రమాలు అందుబాటులో ఉంటున్నాయి. కథలు చెప్పడం, బొమ్మలు చెయ్యడం, బొమ్మలతో ప్రదర్శనలు, చేతిపనులు, క్విజ్, నటన, పాడడం, చదవడం, బొమ్మలు గీయడం వంటివి అందులో కొన్ని. 8–10 వారాలలో తాను సమన్వయకర్తగా ఉండబోతున్నాను అనే భావనతో, వారు ఎన్నో క్రొత్త క్రొత్త ఊహలతో, క్రొత్త వాటిని పిల్లలకోసం తయారుచేయడం, వాలంటీర్లు సత్సంగానికి తప్పకుండా హాజరవ్వడానికి ఇవి దోహదపడుతున్నాయి. వాలంటీరు ఒకే పనికి అతుక్కొని ఉండిపోవడం అనే ప్రమాదం లేకుండా ఉంటుంది. ఒడిదుడుకులను దాటి, చక్కగ కార్యక్రమాలను నిర్వహించిన వాళ్ళు ముందు ముందు ఇంకా మంచి కార్యక్రమాలను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నారు.

వాలంటీర్లు సృష్టించిన అన్యోన్య వాతావరణం, మరింతమంది తల్లిదండ్రుల సహాయ సహకారాలకు నోచుకుంది. మరికొంతమంది తల్లిదండ్రులు తాము కూడ వాలంటీర్లుగా వస్తున్నారు. బాలారిష్టాలు చాల ఎదుర్కొన్నారు. కాని వాలంటీర్లలోని ఓర్పు, ఆశ్రమకార్యాలయం నుండి సహకారంతో వాటినన్నింటిని అధిగమించి, ఇకముందు మరల అటువంటివి రాకుండా వెంటనే జాగ్రత్తలు తీసుకొన్నారు.

– సో॥ ప్రభాకర్ రావూరి, బెంగుళూరు

శ్రీరామచంద్ర మిషన్
భారత సమాచార లేఖ
SRCM
జోనల్ రౌండప్
జనవరి 2008
For Private Circulation Only
సంపుటి 1 సంచిక 1

## అభ్యాసి శిక్షణ కార్యక్రమం - ఇండోర్ సెంటరు



2007 డిసెంబరు 28 నుండి 30 వరకు ఇండోర్ ఆశ్రమంలో అభ్యాసి నివాస శిక్షణా కార్యక్రమం నిర్వహింపబడింది. మధ్యప్రదేశ్‌లోని వివిధ సెంటర్ల నుండి తొంభైమంది అభ్యర్థులు ఆశ్రమ ఆవరణలో నివసించారు. రోజూ చేసుకొనే సాధన, సహజమార్గ సాధనలోని వివిధ అంశాలపై చర్చలు, గ్రూపు చర్చలు, ప్రశ్న-జవాబులు, మిషను సాహిత్యం చదవడం వంటి వివిధ కార్యక్రమాలతో ఈ శిక్షణా కార్యక్రమం సాగింది.



మాస్టరుగారి మార్గదర్శకాల ననుసరించి సాధన చేయడంలో ప్రత్యేకమైన శ్రద్ధ చూపించడమైంది.

సాధనలో తీవ్రత, సక్రమతలను తీసుకురావడానికి పట్టుదల, శ్రద్ధ పెంపొందడాన్ని చూడగలిగాము. ఆఖరు రోజున కొంతమంది అభ్యర్థులు తమతమ అనుభవాలను చెప్పారు. కార్యక్రమం ఆసాంతం మాస్టరు గారి దయ, వారి సమక్షాన్ని అందరూ అనుభూతి చెందారు.

– సో॥ అవినాష్ కర్మర్కర్ మరియు సో॥రాజేష్ రావేర్కర్, ఇండోరు

## గుజరాత్‌లో శిక్షణా కార్యక్రమం



రెండు సంవత్సరాలకు మించి సాధన చేస్తున్న అభ్యాసీల నిమిత్తం హిందీలోనూ, గుజరాతీలోనూ నెలలో ప్రతి రెండవ వారాంతం శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడానికి నిశ్చయింపబడింది. మొత్తం గుజరాత్ జోనుకు కేంద్రంగా అహమదాబాదులోని అదలాజ్ ఆశ్రమంలో ఇవి నిర్వహిస్తున్నారు.

మాస్టరుగారు చెప్పిన ప్రకారం, అభ్యాసీలోని సామర్థ్యాన్ని గుర్తించి, అటువంటి వారిని మిషనుకు నిజమైన ఆస్థిగా సానబట్టి మలచడమే దీని ప్రముఖమైన ఉద్దేశ్యము.

ఈ మధ్య గుజరాత్‌లో నిర్వహించిన కార్యక్రమం శనివారం ఉదయం 8-00 గంటలకు ప్రారంభమై ఆదివారం సాయంత్రం 4-00 గంటలకు ముగిసింది. మొత్తం 40 మంది ఇందులో పాల్గొన్నారు. వివిధ రకాలైన చర్చా కార్యక్రమాలు, అభ్యర్థులు తమ హృదయాలను తెరిచి, వారి భావాలు నిస్సంకోచంగా చెప్పడానికి ఉపయోగపడ్డాయి. "సెంటరు అభివృద్ధిలో నేనేవిధంగా పాలు పంచుకోగలను" అనే విషయంపై చాల ఎక్కువగా, చక్కగా చర్చ జరిగింది. వారంతా వారి వారి ప్రేరేపింపగల భావాలను అందరిముందు చెప్పారు. ఆధ్యాత్మిక విలువలపై గ్రూపులుగా కూడ చెప్పారు.

'మాస్టరుగారిని మొట్టమొదటిసారి కలిసినప్పుడు / చూసిన తరువాత వారెట్లా మారారు' అన్న విషయంమీద కూడ గ్రూపు చర్చలు జరిగాయి. దానిపై మాట్లాడినప్పుడు మాస్టరుగారి సమక్షాన్ని ప్రత్యేకంగా అనుభవించగలిగారు.

"క్రొత్తవారికి సహజమార్గాన్ని ఏ విధంగా పరిచయం చేయాలి", "సాధన సక్రమంగా చేయడంలోని ప్రాముఖ్యత" – ఇవి వక్తలు చెప్పిన ఉపన్యాసాలలో అతి ముఖ్యంగా చేర్చబడిన అంశాలు. వారి వారి జీవితాలలోని అనుభవాలను కూడ జోడించి చెప్పారు. ఇవి మాస్టరు, మిషను, పద్ధతి అన్నదానిని ఇంకా బాగా అవగాహన చేసుకునేందుకు అభ్యాసీలకు బాగా దోహదపడింది.

ఇందులో సో॥ సురేష్ రాజగోపాలన్, తార చౌహాన్, జిగ్నేష్ షేలత్, డా॥ వినోద్ అగ్రవాల్, హైరన్ షా, భావిన్ పటేల్, హర్ష చౌహాన్, రాజేంద్ర రాథోడ్, విభా రాథోడ్, సమిత్ పటేల్ మాట్లాడారు.

ప్రతి గ్రూపుకు ఒక విషయమిచ్చి, ఆ విషయంలో దాగి ఉన్న ఆధ్యాత్మిక విలువలు వ్యక్తీకరించే కార్యక్రమం చాలా విజ్ఞానదాయకంగా ఉంది. శనివారం రాత్రి నిర్వహించిన camp fire పరస్పర సోదరభావాన్ని పెంచింది. ఇందులో పాటలు, నటన వగైరాలు అభ్యర్థులు ప్రదర్శించారు.

నిర్వహించబడిన నాలుగు సత్సంగాలు దేనికదే సాటి. ఈ సత్సంగాల వలన సృష్టింపబడిన వాతావరణం అభ్యాసీల అంతరంగంలోని తపనను ఇనుమడింప చేశాయి. ఇటువంటి కార్యక్రమాలు 2009 జూలై 24న బరోడాలో నిర్వహించబోయే ఉత్సవాలలో, హృదయపూర్వకంగా బాధ్యతలను స్వీకరించి, ఉదాత్తమైన పాత్రను పోషించగల అభ్యాసీల టీమును తయారుచేయగలవని మేము ఎంతో ఆశావహంతోనూ, విశ్వాసంతోనూ ఉన్నాము.

© 2008 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved.
"Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.
This message may be edited for content and is intended exclusively for the members of SRCM.
The views expressed herein are not necessarily those of SRCM.
Privacy Statement: http://www.srcm.org/members/privacypolicy.jsp